ఆర్‌బిఐ/2005-06/317

డిఎన్‌బిఎస్. పిడి. సిసి. నం.64/03.10.042/2005-06

అన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు,

మిస్సిలేనియస్ నాన్ బ్యాంకింగ్ కంపెనీలు,

మరియు రెసిడ్యుయరీ నాన్ బ్యాంకింగ్ కంపెనీలు

ఆర్యా,

## 'మీ వినియోగదారును తెలుసుకోండి' మార్గదర్శకాలు - నగదు లావాదేవీలలో మోసపూరిత ప్రమాణాలకు వ్యతిరేకంగా చర్యలను చేపట్టడం

పై అంశానికి సంబంధించి, మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిఎన్‌బిఎస్ (పిడి). సిసి. 48/10.42/2004-05, తేది: ఫిబ్రవరి 21, 2005 ను దయచేసి పరిశీలించండి.

పై సర్క్యులర్‌లో సూచించిన నిబంధనల మేరకు, ఎన్‌బిఎఫ్‌సి లకు, వినియోగదారులు ఖాతాలను ప్రారంభించే సందర్భంలో, వారిని ఆమోదించే ఒక విధానాన్ని మరియు వినియోగదారుల గుర్తింపు పద్ధతులను రూపొందించవలసిందిగాను, బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు అభివృద్ధి విభాగం జారీ చేసిన నిర్దేశాలను అనుసరించవలసిందిగాను సూచించడం జరిగింది. నష్ట భయానికి సంబంధించిన అవగాహన మేరకు వినియోగదారులను స్వల్ప, మధ్యగత, అధికస్థాయి నష్ట భయాలకు చెందిన కేటగిరీలుగా వేరు చేయవలసిందిగా కూడా ఎన్‌బిఎఫ్‌సి లకు సూచించడం జరిగింది.

'మీ వినియోగదారును తెలుసుకోండి' అన్న విధానం మేరకు విధింపబడిన మార్గదర్శకాలలో సూచించిన విధంగా, ఎన్‌బిఎఫ్‌సి లు, వినియోగదారు యొక్క ఉనికిని, చిరునామాను ఫిబ్రవరి 21, 2005న జారీ చేయబడిన మా సర్క్యులర్‌తో పాటుగా జతపరచిన డిబిఒడి సర్క్యులర్ లోని అనుబంధం 2లో జాబితాగా ఇచ్చిన పత్రాల ద్వారా పరిశీలించవలసి ఉంటుంది.

2. పై సర్క్యులర్‌లో సూచింబడిన మేరకు, వినియోగదారుల ఉనికికి, చిరునామా ఋజువులకు సంబంధించి, సమర్పించవలసి ఉన్న పత్రాల విషయంలో సరళమైన విధానాలనే అనుసరిస్తూ ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తుల విషయంలో ప్రత్యేకంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో నివసించే స్వల్ప ఆదాయ వర్గాల వారు వారి గుర్తింపు మరియు చిరునామాలకు సంబంధించిన పత్రాలను, ఎన్‌బిఎఫ్‌సి కి తృప్తి కలిగించే విధంగా సమర్పించలేక పోతున్నారు. కాబట్టి, ఈ ఎన్‌బిఎఫ్‌సి లచే బ్యాంకు ఖాతాలను ప్రారంభించే సమయంలో వర్తింపజేయబడే, "మీ వినియోగదారును తెలుసుకోండి" విధానాన్ని మరింత సులభతరం చేయడానికి వీలుగా రూ. 50,000/-లకు మించకుండా ఖాతాల నిల్వను నిర్వహించే వ్యక్తుల యొక్క అన్ని ఖాతాలలో నిల్వలను, మరియు అన్ని ఖాతాలలోని మొత్తం జమను కలిపి లెక్కించగా ఒక సంవత్సరంలో రూ. లక్ష (1,00,000/-) కు మించకుండా ఉండాలని నిర్ణయించడం జరిగింది.

3. ఒక వ్యక్తి బ్యాంకులో ఖాతాను తెరవాలనుకున్నట్లయితే, తేదీ: ఫిబ్రవరి 21, 2005న మాచే జారీ చేయబడిన సర్క్యులర్ యొక్క అనుబంధం 2లో పేర్కొన్న ఋజుపత్రాలను సమర్పించటంలో వైఫల్యం పొందినట్లయితే, ఎబిఎఫ్‌సి లపై సర్క్యులర్ లోని పేరాగ్రాఫు 2 లో వివరించిన విధంగా -

ఎ) 'మీ వినియోగదారును తెలుసుకోండి' విధానంలోని నిబంధనలను తృప్తికరంగా పూర్తి చేసిన మరొక ఖాతాదారుచే పరిచయం కావించబడాలి. ఎన్‌బిఎఫ్‌సి లలో సదరు పరిచయకర్త ఖాతా కనీసం గత ఆరు నెలల నుండి నిర్వహించబడుతూ ఉండి లావాదేవీల విషయంలో తృప్తికరమైన నిర్వహణను కనబరుస్తూ ఉన్నదై ఉండాలి. కొత్తగా ఖాతాను తెరవదలచుకున్న వినియోగదారు యొక్క ఫోటోగ్రాఫు మరియు అవసరమైన చిరునామాలను కూడా పరిచయకర్త చే ధ్రువీకరింపబడాలి. లేదా

బి) ఎన్‌బిఎఫ్‌సి తృప్తికరంగా భావించిన, ఏదైనా గుర్తింపు మరియు చిరునామాకు సంబంధించిన ఋజుపత్రాలు.

4. పైన తెల్పిన విధంగా ఖాతాలను ప్రారంభించినపుడు, ఎన్‌బిఎఫ్‌సి సంబంధిత ఖాతాలన్నింటిలో, ఏ సమయంలోనైనా అతని/ఆమె యొక్క ఖాతాల నిల్వ యాభై వేల రూపాయాలకు మించి ఉన్నా, లేదా సదరు ఖాతాలలో జమ చేయబడ్డ మొత్తం లక్ష రూపాయలకు మించినా (రూ.1,00,000/-) 'మీ వినియోగదారును తెలుసుకోండి' (కెవైసి) విధానం కింద నిబంధనలను సంతృప్తికరంగా పూర్తి చేసినపుడు మాత్రమే, తదుపరి లావాదేవీల నిర్వహణకు అనుమతి లభిస్తుంది. అయితే, ఇటువంటి సందర్భాలలో వినియోగదారులకు ఇబ్బంది కలుగకుండా, ఎన్‌బిఎఫ్‌సి సదరు ఖాతాదారు యొక్క ఖాతాల నిల్వల మొత్తం రూ. 40 వేలకు మించి, లేదా ఒక సంవత్సరంలో జమల మొత్తం ఎనభై వేల రూపాయలు (రూ.80,000/-) మించిన పక్షంలో ముందుగా కెవైసి అనుసరించి, సమర్పించవలసిన పత్రాలను చూపవలసిందిగానూ, ఆవిధంగా చేయని పక్షంలో ఖాతాల నిల్వల మొత్తం, యాభై వేల రూపాయలకు మించిన (రూ.50,000/-) లేదా, ఖాతాల జమల మొత్తం ఒక సంవత్సరంలో ఒక లక్ష రూపాయలకు (రూ.1,00,000/-) కు మించినా ఆయా ఖాతాల తదుపరి లావాదేవీలను నిలిపివేయవలసి ఉంటుందని ఖాతాదారులకు తెలియచేయవలసి ఉంటుంది.

5. ఈ అంశాల అమలుపై, ఎన్‌బిఎఫ్‌సి లు తగిన ఆదేశాలను, వారి యొక్క శాఖలన్నింటికీ జారీ చేయవలసిందిగా సూచించడమైనది.

మీ విశ్వాసపాత్రుడు

(పి. కృష్ణమూర్తి)

చీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి